విషయము నెం. 12. :                                                27.

విషయము :- పట్టణ గృహ నిర్మాణ అభివృద్ధి సంస్థ, నూ ఢిల్లీ వారి ఋణ సహాయముతో బొట్టువానిపాలెం ఫేజు-1లో నిర్మించ తలపెట్టి - ఆర్థిక బలహీన గృహ సహాయము దాయము ఆమోదించుట గురించి.

:: - ::

ఎజెండా నోటు :

విశాఖపట్నం, నగరాభివృద్ధి సంస్థ, పట్టణ గృహ నిర్మాణ అభివృద్ధి సంస్థ, క్రొత్త ఢిల్లీ వారి ఋణ సహాయముతో బొట్టువానిపాలెం వద్ద(స్వతంత్రనగర్) ఆర్థిక బలహీన వర్గముల గృహ సముదాయము నిర్మించుటకు ప్రతిపాదించబడినది. ఈ పథకము యొక్క ప్రాజెక్టు రిపోర్టు మరియు ఋణ సహాయ పత్రము హడ్కో ఆమోదము కొరకు పంపబడినవి. మొదట యీ పథకము నందు 1000 యూనిట్లు నిర్మించుటకు ప్రతిపాదించబడినది. మరియు పట్టణ గృహ నిర్మాణ అభివృద్ధి సంస్థ, న్యూ ఢిల్లీ వారు తమ అనుమతి లేఖ నెం.పి.డబ్ల్యు/భిఆర్బి/వుడా/ఇడబ్ల్యుయస్/బొట్టువానిపాలెం/4630/14616, తే/16-07-1986దీన రూ.76-96 లక్షలు మంజూరు చేసియున్నారు.

కానీ, ఈ స్థలములో గుడిసెలు ఒనగూడి ఉన్నందున భూ అధిగ్రహణములో వివాదము వలననూ ఈ పథకమును 210 యూనిట్లకు కుదించబడినది.

ఈ రివైజుడు పథకమును 210 యూనిట్లకు కుదించి హడ్కో వారి అనుమతి కొరకు ఈ కార్యాలయ లేఖ రి.క.నెం.976/86/ఎఫ్/తే/06-07-1987దీన పంపడమైనది. హడ్కో తమ లేఖ నెం.హడ్కో/బిఆర్బి/ఎపి/వుడా/4630/89/1809,తే/21-06-1989దీన రూ.16-16 లక్షలకు తమ ఆమోదమును తెలియజేసిరి.

ఈ సందర్భములో హడ్కో వారు, యీ పథకమును మరియు ఋణ సహాయమును నగరాభివృద్ధి సంస్థ సమావేశము ఆమోదించిన తీర్మానమును కోరి ఉన్నారు. ఈ పథకమును 1000 యూనిట్లకు యింతకు పూర్వము నగరాభివృద్ధి సంస్థ తమ తీర్మానము నెం.304,తే/12-4-86 దీలో ఆమోదించిరి.

కాబట్టి పై పథకమును 210 యూనిట్లకు తగ్గించినా రివైజుడు పథకమున్నూ మరియు హడ్కో వారి నుండి తీసుకొను ఋణ సహాయము రూ.16-16 లక్షలు ఆమోదము కొరకు నగరాభివృద్ధి సంస్థ ముందుంచడమైనది.

Ml

12. 12 Approved. [signature]
6/7/89.